

# పాపం

గుమ్మా ప్రసాదరావు

శారద కాలు కాలిన పిల్లిలా అటూ ఇటూ తిరుగుతున్నది. ఆమె మనసెందుకో కీడు శంకిస్తున్నది. గడియారం వంక చూసింది. ఎనిమిది గంటల నుంచి ఆ గడియారాన్నీ, వీధి గుమ్మాన్ని తదేకంగా చూస్తూనే ఉంది.

ఇదిగో మరొక పది నిమిషాలలో పదకొండు గంటలు కొడతాము అన్నట్లున్నాయి గడియారంలోని చిన్న ముల్లూ పెద్ద ముల్లూ. సెకెండ్స్ ముల్లు మాత్రం నిర్వికారంగా నిర్విరామంగా పరుగెడుతోంది. అది చేసే శబ్దం తప్ప మరే శబ్దాలూ లేవు.


రమణి, రాజు తొమ్మిదికే పుస్తకాలు సర్దేసి పక్కలెక్కారు. ఆ చిన్నారి మనస్సులో ఎలాంటి ఆలోచనలు, ఆందోళనలు ఉండవు. నిశ్చింతగా నిద్రపోతున్నారు. ఈ వేళకు శారద కూడా రమణి పక్కలో ఉండవలసినదే.

వీధి కుక్కలు ఇంతవరకు అరచి అరచి ఇక మా వల్ల కాదన్నట్లు పడుకున్నాయి కాబోలు. అందరి ఇళ్ళల్లోనూ దీపాలు ఆరిపోయాయి. ఈ ఇంటిలో తప్ప.

సమయం గడుస్తున్నకొద్దీ ఆమెలోని ఆందోళన అధికం కాసాగింది. కాళ్ళు నొప్పులు పెట్టి కూర్చోవడం అంతలోనే వీధిలో ఏ సందడి అయినా గుమ్మ వరకు వెళ్ళి నిరుత్సాహంగా రావడం.


మగాడు ముప్పై అయిదేళ్ళు దాటితే చెడు అలవాట్లకు బానిసవుతాడు. కొత్తలో పెళ్ళాంమీద మోజు, ఆ తర్వాత చంటి పిల్లల మీద మమకారం, ఆ వయస్సులో వారు ఆఫీసు వదలగానే ఇంటికి వస్తారు.

# దైవాంశ సంభూతురాలు మదర్ థెరెసా



అల్బేనియాలో జన్మించినప్పటికీ భారతదేశంలోని పేదలకు ఆమె చేసిన సేవలు మరచిపోలేనివి. పేదల దేవతగా, నోబెల్ బహుమతి గ్రహీతగా మదర్ థెరెసా అందరికీ సుపరిచితురాలే. కోల్‌కతాలో మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్ ద్వారా నిరుపేదలకు ఆమె అనితర సాధ్యమైన సేవలను అందిం చారు. అక్టోబర్ 19వ తేదీ ఆదివారం మధ్యాహ్నం వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో బీటిఫికేషన్ కార్యక్రమం అత్యద్భుతంగా జరిగింది. ఇటలీ, పోలాండ్, అల్బేనియా, ఐర్లాండ్, దక్షిణాఫ్రికా నుంచి విచ్చేసిన దాదాపు **2,50,000** మంది క్రైస్తవ భక్తుల నడుమ పోప్ జాన్‌పాల్-2 మదర్ థెరిసాను దైవాంశ సంభూతురాలిగా ప్రకటించారు.

బీటిఫికేషన్ అనగా మతగురువుల జాబితాలో చేర్చడానికి ముందు జరిగే ప్రక్రియ. బీటిఫికేషన్‌కు మునుపు అందుకు ఎంపికైన వ్యక్తి అద్భుతాలు ఏమైనా చేశారా? అని చర్చి విచారిస్తుంది. మదర్ థెరిసా మహిమ వలన తనకు కేన్సర్ వ్యాధి నయమైందని ఉత్తర బెంగాల్‌లోని దీనజ్‌పూర్ జిల్లాకు చెందిన మోనికా బెర్సా అనే మహిళ తెలిపింది. దీనితో తొలి విచారణ పూర్తయింది. ఇలా ఏంతో మంది తమ బాధల నుంచి విముక్తి పొందినట్లు చెప్పారు. ❋



**వాటికన్‌సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో జరిగిన బ్రహ్మాండమైన బీటిఫికేషన్ ఉత్సవంలో పాల్గొన్న భక్తజన సందోహం**

తన బావగారికేం తక్కువైందని? ఇదిగో ఈ వయస్సులోనే చెడిపోయాడు. ముందు పేకాట, తరువాత తాగుడు. ఈ రెండింటితో సరిపోయిందా? ఒక్కొక్కపుడు తెల్లవారు జాము వరకు ఇంటికే రాడు. ఇలాంటి వారికి ఎవర్తో ఒకర్తి దొరుకుతుంది....

వీధి గేటు చప్పుడయ్యేసరికి ఆమె గతుక్కుమంది. కొడిగట్టిన ఆశాజ్యోతి మళ్ళీ ప్రజ్వరిల్లింది.

"శారదా!" బయట నుంచి పిలుపు.

గబగబా వెళ్ళి తలుపు తీసింది.

సంతోషంతో విప్పారిన భర్త ముఖం చూసి ఆమె కోపం నషాళానికెక్కింది. మాటలాడకుండా గదిలోనికి వచ్చి సోఫాలో కూర్చుంది.

"శారదా! కోపం వచ్చిందా? ఏం చెయ్యను. నా చిరకాల మిత్రుడు సుబ్బారావు బలవంతాన సినిమాకు తీసుకుపోయాడు. ఆ తరువాత తిన్నగా ఇంటికి వద్దామనుకుంటే కుదరనిచ్చాడు కాదు. 'ఒక్క రోజు ఇంటికి ఆలస్యంగా వెళ్తే కొంపలేం మునిగిపోవు. నాతో మా ఇంటికి రా. నీతో చాలా కబుర్లు చెప్పాలి. ఈ నాలుగు సంవత్సరాలూ నేను అనుభవించిన కష్టసుఖాలు చెప్పేనేకానీ నా మనసు కుదుటపడదు' అన్నాడు. గత్యంతరం లేక వాడితో వెళ్ళాను. సుబ్బారావు తల్లీ, భార్యా నన్ను బలవంతాన భోజనానికి కూర్చోపెట్టారు. సారీ! చాలా ఆలస్యమైంది. కారణం తెలియక నీవు బాధపడి ఉంటావు. ఇంతకీ నువ్వు భోజనం చేసావా?" అన్నాడు గోపాలం.

శారదకు దుఃఖం వచ్చింది. అయితే అంత దుఃఖంలోనూ తన భర్త ఏ చెడు పనీ చేయలేదన్న సంతోషమూ ఉంది. తను ఏమేమి ఊహించుకుంది?

భర్త తాగి వచ్చిన సూచనలు లేవు. మనిషి మాటలు స్పష్టంగా ఉన్నాయి. ఆలస్యంగా వచ్చిన ద్దానికి చెప్పిన కారణంలో నిజాయితీ ఉంది. చేసింది పెద్ద తప్పు కాకపోయినా అందుకు పశ్చాత్తాపం ఉంది. సుబ్బారావు గురించి తనకూ బాగా తెలుసు. వాళ్ళింటికి తాము వెళ్తూ ఉంటారు. వాళ్ళూ తమ ఇంటికి వస్తూ ఉంటారు. కొన్నేళ్ళ క్రితం పదోన్నతి మీద అతడ్ని రాజమండ్రికి పంపారు. తిరిగి ఇక్కడకు బదిలీ అయినట్లు తాను వింది. అతను రాజమండ్రి వెళ్ళినా కుటుంబం ఇక్కడే ఉంది.

"శారదా! నువ్వు భోజనం చేసి ఉండవు. పద భోజనం చెయ్యి. నేను కాళ్ళూ, చేతులూ, ముఖం కడుక్కువస్తాను" గోపాలం లేచాడు.

ఇంత అర్ధరాత్రి భోజనమా? అనుకుంది శారద. భర్త తినకుండా వస్తే అది వేరే సంగతి.

శారద వంటింటిలోనికి వెళ్ళి కాఫీ కలిపింది. భర్తకు ఒక కప్పు ఇచ్చి తనూ తీసుకుంది. కాఫీ త్రాగుతూ ఉంటే శారదకు సైకిల్ సంగతి గుర్తుకొచ్చింది.

"ఏమండీ! మీరు నడిచే వచ్చారు. మీ సైకిల్ ఏదీ?" అంది అనుమానంగా. కొంప తీసి సైకిల్ అమ్మేసి పేకాట కానీ అతడు ఆడాడా?

గోపాలం గుండె గుబేలుమంది.

"శారదా! పెద్ద పొరపాటే అయింది. టాకీసు దగ్గర టీ హోటల్ ముందు తాళం వేసి ఉంచాను. మాటల సందడిలో దాని మాట మరిచిపోయాను. ఇంకెక్కడ దొరుకుతుంది? ఎవడో కొట్టేసి ఉంటాడు. వెయ్యి రూపాయలకు కాళ్ళు వచ్చాయి" అన్నాడు బాధగా.

"అయ్యో! అంత మతిమరుపు ఏమిటండీ? ఐదా, పదా వెయ్యి రూపాయలు" శారద మరింత బాధగా అంది.

"శారదా! నేను ఒకమారు వెళ్ళి చూస్తాను. ఇంకా రెండో ఆట వదిలి ఉండరు. మన అదృష్టం బాగుంటే అక్కడ సురక్షితంగా ఉంటుంది" అన్నాడు గోపాలం.

"ఇప్పుడా? ఇంత అర్ధరాత్రా?" అంది శారద. మర్నాడు ఉదయం వరకు ఆగితే అసలు దొరకదని భర్తను వారించలేదు.

"సైకిల్ దొరక్కపోతే తిన్నగా ఇంటికే రండి! పోలీసు కంప్లెయింట్‌కని స్టేషన్‌కి వెళ్ళకండి"

హెచ్చరించింది శారద.

'వేణుగోపాలస్వామీ! తండ్రీ! సైకిల్ దొరికితే నీకు కొబ్బరికాయ కొడతాము' శారద మనసులోనే దేవుడికి లంచం ప్రతిపాదించుకుంది.

వీధి గుమ్మం ముందు సైకిల్ బెల్ మ్రోగగా శారద సంతోషంగా తలుపు తీసింది.

"దొరికిందా? కష్టార్జితం ఎక్కడకు పోతుంది? అంతా ఆ స్వామి చలవ" అంది శారద.

గోపాలం మనసులో నవ్వుకున్నాడు. తొమ్మిది వందలు పెట్టి సెకెండ్‌హ్యాండ్ సైకిల్ కొని వంద రూపాయల మదుపుతో వెనక చక్రానికి కొత్త ట్యూబు, టైరు వేయించానని భార్యకు చెప్పాడు. స్నేహితులతో మాత్రం అనకాపల్లి నుంచి తన తోడల్లుడు పంపించాడని బొంకాడు. నిజానికి ఆ సైకిల్ అప్పనంగా దొరికింది. ఒక రోజు పని వత్తిడి వల్ల చాలా చీకటి పడే వరకు ఆఫీసులోనే ఉన్నాడు.

"గోపాలంగారూ! సైకిల్ మర్చిపోయారు" అన్నాడు తాళం వేసిన వాచ్‌మెన్. ఆ షెడ్‌లో ఓ సైకిల్ ఉంది. తనది కాదు. తన ఆఫీసులో ఇతర సిబ్బందిదీ కాదు. ఎవరిదై ఉంటుంది? చుట్టుపక్కల ఎవరూ లేరు. సైకిల్ కండిషన్‌లో ఉంది. తాళం కూడా వేసి లేదు. ఆ సైకిల్ తీసుకుని ఇంటికి వచ్చాడు. ఇంత మహా నగరంలో ఆ సైకిల్ యజమాని దానిని పోలిక పట్టగలడా? తన వద్ద పదిహేను రోజులుగా ఉంది.

* * *

"ఏమండీ! త్వరగా స్నానం చేయండి. మీరు గుడికి వెళ్ళాలి. సైకిల్ దొరికితే వేణుగోపాల స్వామికి కొబ్బరికాయ కొడతానని మొక్కుకున్నాను" అంది శారద.

శారద మాట ఎందుకు కాదనాలి? గోపాలం త్వరగా తయారయ్యాడు. "నీదే ఆలస్యం" అన్నాడు భార్యతో.

"ఏమండీ! ఈ బుట్ట జాగ్రత్త. మీరసలే మతిమరుపు మనిషి. పూజారికి దీన్నందించి తిరిగి తీసుకోవడం మరిచిపోయారు. పది రోజులు కష్టపడి అల్లేను. అందరి కళ్ళూ దీని మీదనే." అంది శారద. ఓ ప్లాస్టిక్ బుట్టలో పళ్ళు, కొబ్బరికాయ, పువ్వులూ గట్రా సర్ది భర్తకందించింది.

"ఆ భయం నీకక్కరలేదు. నీ బుట్ట భద్రంగా తెస్తాను" అన్నాడు చిరునవ్వుతో గోపాలం.

గోపాలం పదిలంగా బుట్టలో ప్రసాదం తీసుకుని వచ్చి "శారదా! నేను మతిమరుపు మనిషిని కాను. ఇదిగో నీ బుట్టా ప్రసాదము" అన్నాడు.

"సైకిల్ ఏదండీ?" ఆశ్చర్యంగా అడిగింది.

"అరెరె... బుట్ట ధ్యాసలో దాని మాట మరచిపోయాను. గుడి దగ్గర తాళం వేసి వుంచాను. ఇప్పుడే తెస్తాను" అని గోపాలం పాదరక్షలు వేసుకుని పరుగులాంటి నడకతో బయటపడ్డాడు.

"ఏం మనిషో?" అనుకుంది ఆమె.

మూడు లంఖణాలు చేసినవాడిలా ఇంటికి వచ్చి కుర్చీలో కూలబడ్డాడు. అతనికి వేణుగోపాలస్వామి మీదా అక్కడకు పంపిన భార్యమీదా అమితంగా కోపం వచ్చింది.

శారద కాఫీ కప్పుతో వచ్చి "సైకిల్ తెచ్చారా?" అని అడిగింది.

"శారదా! సినిమా హాలు దగ్గర ఐదారు గంటలు పడి ఉండి అర్ధరాత్రి అయినా దొరికింది. కాని గుడి దగ్గర పట్ట పగలు అరగంటలో మాయమైంది సైకిల్" అన్నాడు బాధగా.

శారద మొదట దుఃఖించింది. ఆ తరువాత గుండెను రాయి చేసుకుని "ఇప్పుడు విచారిస్తే ఏం ప్రయోజనం? మనకు ప్రాప్తం లేదు" అంది భర్తను సముదాయిస్తూ, ఆ తరువాత ఎవరి దినచర్య వారిదైంది.

* * *

అదే రోజు సాయంత్రం గోపాలం అతని భార్య శారద సుబ్బారావింటికి వెళ్ళారు.

వీరు టీలు త్రాగుతూ ఉండగా ఎవరో ఒకతను వచ్చాడు.

"సుబ్బారావు గారు! ప్రసాదం తీసుకోండి" అన్నాడు. అదే చేతితో శారదకు గోపాలానికి ప్రసాదం ఇచ్చి ఆకు పొట్లాంతో సుబ్బారావు తల్లికిచ్చాడు.

"ఏం సంగతి? నీ ఆరోగ్యం చక్కబడిందనా వ్రతం చేశారు?" అన్నాడు సుబ్బారావు.

"అదీ ఒక కారణమే. మరో కారణం కూడా ఉంది."

ఏమా కారణం అని అడిగే అవకాశాన్ని సుబ్బారావుకివ్వకుండా అతడే చెప్పాడు.

"మీకు తెలుసు కదా! పదిహేను రోజుల క్రితం నేను రోడ్డు మీద కళ్ళు తిరిగి పడిపోతే ఓ పుణ్యాత్ముడు నన్ను ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. అప్పుడు నా దగ్గర సైకిలుంది. దాన్ని ఆ దగ్గరలో వున్న షెడ్‌లో ఉంచాడతడు. ఆ రాత్రల్లా నేను ఒంటిమీద తెలివి లేకుండా ఉన్నాను. మా ఆవిడ కూడా వచ్చింది. మర్నాడు నా ఆరోగ్యం కుదుటపడింది. నన్ను డిశ్చార్జి చేశారు. ఆ సాయంత్రం నా సైకిల్ కోసం వెళ్ళాను. అది అక్కడ లేదు. ఎవరో అపహరించారు. విచిత్రంగా ఆ సైకిల్ ఈ రోజు దొరికింది" అన్నాడా వ్యక్తి.

"ఎలాగెలాగ?" సుబ్బారావడిగాడు.

"ఉదయం యధావిధిగా వేణుగోపాల స్వామి గుడికి వెళ్ళాను. దర్శనం తరువాత తిరిగి వస్తూ ఉంటే నా సైకిల్ కనిపించింది. అనుమానంతో దగ్గరకెళ్ళి చూశాను. అది నాదే. నా కొడుకు పుట్టినప్పుడు దాన్ని కొన్నాము. వాడి పేరు చైతన్య. ఆ పేరు హ్యాండిల్ బార్ మీద చెక్కించాను. ఎవరో దాని వెనక చక్రం టైరూ, ట్యూబూ కొత్తవి వేయించారు. నా తాళాలగుత్తిలో దాని డూప్లికేటు వుంది. సునాయాసంగా తాళం తీశాను" అన్నాడు.

"ప్రాప్తం ఉండాలిగాని కష్టార్జితం పోతుందా?" అంది సుబ్బారావు తల్లి.

శారదకు విషయం అర్థమైంది. భర్త వంక కోపంగా చూసింది.

"వస్తాంరా!" అన్నాడు గోపాలం తేలు కుట్టిన దొంగలా లేస్తూ.

*

**త్వరలో ప్రారంభం.....**

**మహిళా లోకానికి మరో కొత్త శీర్షిక!**

## ఎంబ్రాయిడరీ & స్టిచింగ్

ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికలో గత 38 వారాలుగా 'ఫ్యాషన్ డిజైన్' శీర్షికని నిర్వహించిన ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రీమతి పొట్లూరి మంజుల త్వరలో మరో కొత్త శీర్షిక 'ఎంబ్రాయిడరీ & స్టిచింగ్' పాఠకులకు అందజేస్తారు. పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు ఇస్తారు. గతంలో లాగే ఉత్తమ ప్రశ్నని పంపిన పాఠకులకి ప్రతి వారం ఒక డ్రస్ ఉచిత బహుమతిగా అందజేస్తారు.

ఎంబ్రాయిడరీ & స్టిచింగ్‌పై పాఠకులు తమ ప్రశ్నలని ఈ క్రింది చిరునామాకి పంపగలరు.

శ్రీమతి పొట్లూరి మంజుల, అమెజాన్ బొటిక్,
శ్రీ దుర్గా భవానీ కాంప్లెక్స్, సత్యం థియేటర్ ఎదురుగా,
అమీర్‌పేట, హైదరాబాదు - 500 016